


# ఎలా బటన్ హోల్ ని కుట్టాలి,& ఫిక్స్ చెయ్యాలి.

ఈ వీడియో లో మనం బట్టను ఎలా కుట్టాలో మిషన్ తో పాటు వచ్చే స్లైడింగ్ బటన్ ని హోల్ ఫుట్ ఉపయోగించి బటన్ హోల్ ఎలా చెయ్యాలో తెలుసు కుంటాము



మనకి దానికి ఒక 10/10 అంగుళాల ఉన్న ఒక బట్ట ముక్క నాలుగు హోల్స్ ఉన్నా ఒక ఫ్లాట్ బటన్ ,నీళ్ళతో కడిగేసే మార్కర్ , సీమ్ రిప్పర్ , స్కేల్ . గుండు సూదులు కావాలి .

మొదట బట్ట ముక్క తీసుకొని దాని మధ్యలో స్కేల్ పెట్టి రెండు వైపులా బట్ట అంచునుంచి అంగుళం లోపలికి 1 అనే పాయింట్ మార్కర్ చేసుకోవాలి

ఎడమ వైపున బటన్ పెట్టండి దానికి పైనా కింద అంగుళం లో 8వ వంతు దూరం లో రెండు చుక్కలు పెట్టండి , తరువాత బటన్ హోల్ లెంగ్త్ మార్క్ చెయ్యడానికి ఆ రెండు చుక్కలని కలిపి నిలువుగా ఒక లైన్ గియ్యండి .



ఇప్పుడు బటన్ హోల్ కుట్టడం మొదలు పెట్టండి

బటన్ హోల్ ఫుట్ అటాచ్ చెయ్యడానికి ప్రెషర్ ఫుట్ పైకి తీసి లీవర్ లాగి దానికి ఉన్న ఫుట్ రిలీజ్ చెయ్యండి. బటన్ హోల్ దానికి సరిగ్గా పెట్టి లివర్ కిందకు దించి ఫుట్ పట్టుకొనేలా చేయండి .





ఫుట్ కింద బట్టను తీసుకెళ్లి బటన్ హోల్ మార్కింగ్ చోట స్టార్టింగ్ పాయింట్ లో సెట్ చెయ్యండి .. స్లైడర్ ని మీ వైపు కి తిప్పండి ..ఫుట్ కిందకి దించండి. స్లైడర్ పైన ఉన్న బాణం గుర్తు బట్ట పై స్టార్ట్ మార్క్ కి సరిగ్గా ఉండాలి .






పేటన్ సెలక్టెడ్ డయల్ ని 1 దగ్గర పెట్టండి , స్టిచ్ లెంగ్త్ డైయల్ ను 0 నుంచి 1 మధ్యలో సెట్ చెయ్యండి , బటన్ హోల్ తరువాత మార్కింగ్ చేరే వరకు ముందుకు కుట్టండి ,



ఇప్పుడు సూది ని పైకి తీసి పేటన్ సెలక్టెడ్ డైయల్ ను 2 లో సెట్ చెయ్యండి , కొన్ని కుట్లు వేసి కుట్టడం ఆపండి.

ఇప్పుడు సూది ని పైకి తీసి పేటన్ సెలక్టెడ్ డైయల్ ను 3 లో పెట్టండి ..సూది వెనక్కు అంతకు ముందు వేసిన బటన్ మార్కింగ్ దగ్గరకు చేరుకొనే వరకు కుడుతూనే ఉండండి.

సూదిని పైకి తియ్యండి పేటన్ సెలక్టెడ్ డైల్ 4 దగ్గర సెట్ చెయ్యండి , కొన్ని కుట్లు వేశాక తరవాత కుట్లు ఆపండి .

ఫుట్ పైకి తీసి బట్టను తొలగించండి.. త్రేడ్ కట్టర్ సాయం తో దారం కట్ చెయ్యండి ..బట్టకు రెండు వైపులా అదనంగా ఉన్నా దారాన్ని ట్రిమ్ చెయ్యండి.






ఇప్పుడు బటన్ ని బట్ట అవతలి చివరన కుట్టాలి.

బట్టకు బటన్ కుడుతున్నప్పుడు ఫీడ్ డాగ్ పొజిషన్ కిందికి తీసుకు రండి ..ఎక్స్ టెన్ష టేబుల్ తీసేయండి, మీరు ఎక్కడ బాబిన్ పెడతారో ఆ కవర్ తెరవండి , ఫీడ్ డాగ్ ని కిందకి తియ్యడానికి కుడివైపు ఉన్నా  లీవర్ ని నొక్కండి.





ఇప్పుడు కవర్ మూసేసి , ఎక్స్ టెన్షన్ టేబుల్ మళ్ళీ పెట్టేయండి , ఫుట్ స్లైడర్ ను ముందుకు బటన్ హోల్స్ ముందు వరుసలోకి అడ్జెస్ట్ చేయండి , మార్క్ చేసిన పొజిషన్ , అడ్జెస్ట్ చేస్తూ బట్ట ను ఫుట్ కింద సెట్ చెయ్యండి ..ఫుట్ కిందకు దించండి

సూదిని పైకి ఉంచి జిగ్ జగ్ కుట్టు వెయ్యడానికి పేటన్ సెలక్టెడ్ డైయల్ ని C దగ్గర సెట్ చెయ్యండి ..బ్యాలంస్ వీల్ ని మీ వైపు చేత్తో తిప్పండి ..సూది సరిగ్గా ఒక్కో రంధ్రం లోకి సరిగానే వెళ్తుందా ? లేదా అనేది చూసుకోండి , బటన్ మొదటి వరుస రంధ్రం లో నించి కొన్ని కుట్లు వెయ్యండి



సూది ని అలాగే పైకి ఉంచి ఫ్రంట్ ఫుట్ చివరను ..బటన్ హోల్స్ తరువాత వరుస దగ్గరకు ఎడ్జెస్ట్ చేయండి..  రెండో బటన్ హోల్స్ నుంచి కొన్ని కుట్లు వెయ్యండి . సూది పైకి తీసి స్టిచ్ పేటన్ సెలక్టర్ ను B దగ్గర పెట్టండి కుట్లు లాక్ చెయ్యడానికి మరికొన్ని కుట్లు వెయ్యండి .

బట్టకు బటన్ అటాచ్ చేశాక దాన్ని తీసేయండి ..బటన్ రెండు వైపులా అదనపు దారాన్ని ట్రిమ్ చెయ్యండి ..మీ పని దాదాపు పూర్తి అయ్యింది .

ఇప్పుడు ఒక పిన్ తీసుకొని బటన్ హోల్ పైనా అడ్డంగా పెట్టండి ..సీమ్ రిప్పర్ తీసుకొని చిన్నగా ఓపెనింగ్ లోంచి కట్ చెయ్యండి ..పైన పిన్ వెయ్యడం వల్ల మరింత ముందుకు కట్ చెయ్యకుండా అది ఆపుతుంది , బట్ట నుంచి పిన్ ని తీసేయండి.



ఇప్పుడు బటన్ ఫిక్స్ చేశాము బటన్ హోల్ రడీ గా ఉంది ఇప్పుడు మనం బటన్ ని మడిచి బట్టన్ ని బటన్ హోల్ లో వెళ్ళేలా వేస్తే చాలు .

మీకు కాన్ఫిడెన్స్ వచ్చేవరకు బటన్, బటన్ హోల్ ఫిక్స్ చెయ్యడం ప్రాక్టీస్ చేస్తూఉండండి . అది ఈజీ , దానికి చెయ్యి స్థిరంగా ఉండి కాస్త ప్రాక్టీస్ ఉంటే చాలు .